# అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

**అప్పులు పెరిగినందుకే ఆత్మహత్య?**

**సంగారెడ్డి టౌన్, నవంబరు 4, ప్రభాతవార్త:** పని చేసేందుకు ఇంటి నుంచి వెళ్లి యువకుడు మృతి చెందిన సంఘటన కంది శివారులో చోటు చేసుకుంది. సంగారెడ్డి రూరల్ ఎస్‌హెచ్ఓ కథనం ప్రకారం వివరాలు ఇలా.. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం గుండాలకు చెందిన పడిగెల నరేష్ కుమార్ (38) తన భార్య శ్రావణితో కలిసి సంగారెడ్డిలోని మంజీరానగర్‌కు వలస వచ్చి ఇరువురు ప్రయివేటులో ఉద్యోగాలు చేసుకుంటూ జీవనం సాగస్తున్నారు. రోజు మాదిరిగానే ఈ నెల 3వ తేదీన ఉదయం 11 గంటలకు నరేష్‌కుమార్ పనికి వెళుతున్నానని ఇంట్లో చెప్పి వెళ్లి రాత్రికి ఎంతకూ ఇంటికి తిరిగిరా లేదన్నారు. శుక్రవారం ఉదయం కంది శివారులోని అక్షయ పాత్ర ముందు ఖాళీ స్థలంలో నరేష్‌కుమార్ మృతదేహాన్ని కనుగొన్నారు. నరేష్‌కుమార్ మృతదేహం పక్కలో పురుగు మందు డబ్బా కానవచ్చిందన్నారు. అప్పులు అధికం కావడంతోనే జీవితంపై విరక్తి చెందిన ఆత్మహత్య చేసుకుని ఉంటాడని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. భార్య శ్రావణి ఫిర్యాదు మేరకు రూరల్ ఎస్ఐ కేసు నమోదు చేశారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

# టిబి పేషంట్లకు అండగా టిహెచ్ఆర్ కిట్

**నేడు కిట్లు అందజేయనున్న మంత్రి హరీష్‌రావు**

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లాలోని టిబి పేషంట్లకు టిహెచ్ఆర్ కిట్ ఇచ్చి అండగా నిలువనున్నారు మంత్రి హరీష్‌రావు. జబ్బు వచ్చిన బాధకంటే ఎదుటి వారి అపహేళనతో టిబి పేషంట్లను మనోవేదనకు గురిచేస్తుందని,అండగా నిలిచేవారు లేక మనోధైర్యాన్ని కోల్పోతున్న వారి పరిస్థితిని అర్థం చేసుకున్న రాష్ట్ర ఆర్థిక ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు వారికి అండగా నిలుస్తూ ,ఆత్మీయ భరోసా కల్పించడానికి మానవతా దృక్పదంతో జిల్లాలోని 265 మంది టీబి పేషంట్లకు నాలుగు రకాల పోషకాలతో కూడిన న్యూట్రిషన్ కిట్లను తన సొంత ఖర్చులతో ఆరు నెలల పాటు వారి ఇంటికి చేరేలా నాన్యత కలిగిన కిట్‌ను వారికి నేడు అనగా శనివారం రోజున సిద్దిపేటలోని మంత్రి కార్యాలయంలో అందజేయనున్నారు. దీర్ఘకాలిక వ్యాదిగ్రస్తులతో పాటు వృద్దులకు బరోసా కల్పించేందుకు మంత్రి హరీష్‌రావు శనివారం రెండు వాహనాలను ప్రారంభించనున్నారు.



గొల్లపల్లి సొసైటీ కేంద్రంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

# వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన చింతా ప్రభాకర్

**కొండాపూర్, నవంబర్ 4, ప్రభాతవార్త:** రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అభివృద్ధి చెందాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యమని జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. శుక్రవారం కొండాపూర్ మండలం గొల్లపల్లి సొసైటీ కేంద్రంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ మద్దతు ధర కల్పించడం కోసం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వరిధాన్యం తేమ లేకుండా అరబెట్టుకొని కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకొని రావాలని సూచించారు. ఏ గ్రేడ్ ప్రకారం ధర రూ. 2060 చెల్లిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి సొసైటీ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, సర్పంచ్ మమత విష్ణువర్ధన్‌రెడ్డి, టిఆర్ఎస్ కొండాపూర్ మండల అధ్యక్షులు విఠల్, మండల వ్యవసాయ అధికారి సీఈవో శేఖర్, జెడ్పిటీసీ పద్మావతిపాండురగం, సర్పంచ్ రుక్మోద్దిన్, టీఆర్ఎస్ పార్టీ నాయకులు నర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# భారత్ జోడో యాత్రకు భారీ ఏర్పాట్లు

**మెదక్ జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని**



జోడో యాత్రకు ఏర్పాట్లు చేసిన సభ స్థల ఏర్పాట్లను తెలుసుకుంటున్న మెదక్ జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

**అల్లాదుర్గం, నవంబర్ 4, ప్రభాతవార్త:** రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రకు భారీ ఏర్పాట్లను కాంగ్రెస్ నాయకులు చేపడుతున్నారు. మెదక్ జిల్లా అల్లాదుర్గం మండల గడిపెద్దపూర్ గ్రామంలోని 161 జాతీయ రహదారి పక్కన రాహుల్ గాంధీ కి శనివారం పాదయాత్ర నిమిత్తం రాత్రి బస చేయనున్నారు. అనంతరం తెల్లవారు జామున ఆదివారం నాడు గడిపెద్దపూర్ నుండి అల్లాదుర్గం మీదుగా రాంపూర్ వరకు పాదయాత్ర నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి ఏర్పాట్ల ప్రణాళిక పనులను శుక్రవారం నాడు మెదక్ జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని గడిపెద్దపూర్‌లో రాత్రి సభ నిర్వహించే ప్రాంగణాన్ని శుక్రవారం నాడు పరిశీలించారు. ఈ యాత్రకు సంబంధించి ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సంబంధించి పోలీస్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అల్లాదుర్గం, రేగోడ్, వట్‌పల్లి, టేక్మాల్ మండలాలోని గ్రామాలనుండి భారీసంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొననున్నారు. పెద్దపూర్‌లో జరిగే సభకు భారీ ఎత్తున తరలిరానున్నందున పెద్దపూర్ సభవేదిక ప్రాంగణం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అన్ని విధాలుగా ఏర్పాట్లు చేస్తున్నారు. రాహుల్ గాంధీ వెంట ఉమ్మడి రాష్ట్ర మాజీ ఉప ముఖ్య మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీకి ఘన స్వాగతం పలికేందుకు భారీ స్వాగత ఫేక్సీలు, కటౌట్లు, రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, దామోదర్ రాజనర్సింహ ఫోటోలతో కూడిన కటౌట్లను భారీ ఎత్తున ఏర్పాటు చేశారు. రాహుల్ గాంధీ అల్లాదుర్గం మండల మీదుగా పాదయాత్రతో వెళ్లుతుండగా ఆయనకు ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికేందుకు ఎదురుచేస్తూన్నారు. శుక్రవారం నాడు పాదయాత్రకు వందలాదిమంది తరలిరానున్నందున ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయనున్న సభ స్థలాన్ని పరిశీలించారు. ఎస్పీ వెంట డిఎస్పీ సైదులు, అల్లాదుర్గ సిఐ జార్జ్, అల్లాదుర్గం, టేక్మాల్, రేగోడ్, పెద్దశంకరంపేట మండలాల ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, మండల పార్టీ కాంగ్రెస్ నాయకులు విఠల్‌రెడ్డి, సదానందం, బలరాం, శేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### పెద్దశంకరంపేటలో..

**పెద్దశంకరంపేట, నవంబర్4 ప్రభాతవార్త:** మెదక్ జిల్లాలో రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని శుక్రవారం సీఆర్‌పీఎఫ్ కమాండెంట్ గజానన్‌తో కలిసి పెద్దశంకరంపేట పోలీస్ స్టేషన్‌లో వివిధ శాఖల అధికారులో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాదయాత్ర ప్రశాంతంగా జరిగేలా అందరూ సహకరించాలని సూచించారు. అదేవిధంగా పాదయాత్రలో బాణాసంచాలను ఉపయోగించవద్దని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని ఆమె తెలిపారు. పాదయాత్రకు జనం పెద్ద ఎత్తున హాజరవుతారని, కావున నిర్వాహకులు వాలంటీర్లను నియమించుకోవాలని ఆమె సూచించారు. రాహుల్ గాంధీ బస చేసే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యనరకమంలో మెదక్ ఆర్డీవో సాయిరాం, డీఎస్పీ రవీందర్‌రెడ్డి, పెద్దశంకరంపేట, రేగోడ్ ఎస్ఐలు బాలరాజు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



సమీక్షా సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

# గ్రామాల అభివృద్ధికి సహకరించాలి

- అధికారులకు, ప్రతినిథులకు సూచన
- పింఛన్లు రానివారి పేర్లను తన దృష్టికి తీసుకురండి
- పోడు భూముల సమస్యలపై సర్పంచులు దృష్టి సారించాలి
- మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే వెల్లడి

**కౌడిపల్లి, నవంబర్ 4, ప్రభాతవార్త:** మండలంలోని వివిధ శాఖాధికారులు విధిగా స్థానికంగానే నివాసం ఉండి, ప్రజా ప్రతినిథులతో కలిసి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని లేని పక్షంలో శాఖ పరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అధికారులకు హితువు పల్కినారు. శుక్రవారం నాడు మండల సర్వ సభ్య సమావేశాన్ని ఎంపిపి రాజు నాయక్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతు పశు సంవర్ధక శాఖ వైద్యాధికారి అందుబాటులో లేక పోవడంతో రూ. 80 వేల విలువ చేసే నాల్గు బర్రెలు మరణించడం విషయం గ్రామ సర్పంచ్ పద్మకిష్టయ్య ద్వారా తెలియడం చాల భాదకరమైనందున ఇకమీదట ప్రతిఒక్క అధికారి క్రమం తప్పకుండా స్థానికంగా నివసించి సేవలు చేయా లన్నారు. 57 సంవత్సరాలు నిండిన ఆసరా ఫించన్ రాని వృద్దుల అదార్‌కార్డులు, అన్ని సరిచేసి గ్రామ సర్పంచ్లు తనకు నివేదిక ఇచ్చినట్లైతే తప్పకుండా అం దరికి ఫించన్లు వచ్చేలా చర్యలు తీసుకుంటానని ఎమ్మె ల్యే హామి ఇచ్చారు. రాష్ట్రంలోని 119 నియోజక వర్గంలో ఏక్కడ లేని విధంగా రెండు వైపుల నుంచి నీటి సరఫరా జరిగే నియోజక వర్గం నర్సాపూర్ ఒక్కటే ఉన్నందున గిరిజన పంచాయతీలలో నీటి సమస్య రా కుండా మరో ఐదు రక్షిత నీటి ట్యాంకుల నిర్మాణంకు నిధులు మంజూరీకి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. మన ఊరు-మన బడి కింద రాయిలాపూర్ గ్రామ ఉన్నత పాఠశాలకు వస్తే నాణ్యతమైన ప్రహరీ గోడ నిర్మాణం చేసిన సర్పంచ్ కుర్మ శేఖులును ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. సర్పంచ్ కుర్మ శేఖులును ఆదర్శంగా తీసుకోని మిగుత సర్పంచులు తమ గ్రామ పాఠశాలను అభివృద్ధి చేసుకోవాలని ఆయన తెలిపారు. ప్రతి గ్రామంలో పోడు భూముల సమస్యలు ఉన్నందున సర్పంచులు ప్రత్యేక దృష్ఠిని పెట్టి పోడు భూముల సమ స్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరారు. గతంలో ట్రాన్స్‌కో ఎఈగా ఉన్న అధికారి విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందుకు బదిలీ చేయించగా నూతనంగా వచ్చిన యువ ఇంచార్జి ఎఈ సల్మాన్ ద్వారా గ్రామాలల్లో నెలకొన్న కరెంట్ సమస్యలను పరిష్కరించుకోవాలని సర్పం చులకు ఎమ్మెల్యే సూచన లిచ్చారు. అనంతరం కౌడిపల్లి మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించగా తిమ్మా పూర్ గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలకు రహదారి, ప్రహరీ గోడలు లేవని ఎంపిటీసి సార స్వప్న కిషోర్ గౌడు, సర్పంచ్ పద్మ కిష్టయ్యలు ఎంఈఓ బుచ్చయనా యక్‌ను నిలదీయగా రోడ్డు విషయం గ్రామ సర్పంచ్ చర్య తీసుకుంటే త్వరలనే కొద్ది పాటు రోడ్డు నిర్మాణం చేయడం జరుగుతుందని, ప్రహరీ గోడ నిర్మాణంకు మన ఊరు=మన బడి కింద నిధులు మంజూరీ అయ్యినందున త్వరలోనే నిర్మానం చేస్తారని ఎమ్మెల్యే, ఎంఈఓలు తెలిపారు. రాయిలాపూర్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం జరిగిన ఇరిగేషన్ ఎఈ రవిమోహన్ బిల్లు చేయడంతో నిర్లక్ష్యం వహిస్తున్నట్లు ఎమ్మెల్యేకు సర్పంచ్ కుర్మ శేఖులు ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఇరిగేషన్ డిఈతో ఫోన్లులో మాట్లాడి బిల్లులు వెంటనే వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సూచించారు. ప్రజా ప్రతినిథుల అభ్యర్తన మేరకు ఎమ్మెల్యే తహశీల్దార్, మండల పరిషత్తు నూతన భవన నిర్మాణాలకు సిఎం దృష్టికి తీసుకెళ్లి మంజూరీ చేయించానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపాటు జేడ్పీటీసి కవితా అమర్ సింగ్ రాథోడు, మండల వైస్ ఎంపిపి బోడ్ల నవీన్ గుప్తా, కోఆప్షన్ మెంబర్ మహమ్మద్ హైమద్, మండల ఎంపిటీసీ ఫోరమ్ అధ్యక్షులు గుంజరి ప్రవీన్ కుమార్, మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు చిలుముల వెంకటేశ్వర్లు రెడ్డి, మహమ్మద్ నగర్ సోసైటీ చైర్మెన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మెన్ చిలుముల చిన్న చిన్నం రెడ్డి, ఎంపిడిఓ నెల్లి భారతి, పిఆర్ డిఈఈ అమరేశ్వర్, మిషన్ భగీరథ డిఈఈ కిషన్, మండల వైద్యాధికారి డాక్టర్ శోభన, తహశీల్దార్ కమలాద్రి, ఎఓ స్వప్న, ఎఈలు ప్రభాకర్, ప్రవీణ్, మండల పార్టీ అధ్యక్షులు సార రామాగౌడు, ఆయా గ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపిటీసిలు, ఆయా శాఖాధికారులు తదితరలు పాల్గొన్నారు.



కౌడిపల్లి మండల సర్వ సభ్య సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి

# ధరణి దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టొద్దు

## జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశాలు

**సంగారెడ్డి బ్యూరో, నవంబర్ 4, ప్రభాతవార్త:** జిల్లాలో ధరణి దరఖాస్తులను ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ మండల తాహసిల్దార్లకు ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధరణి దరఖాస్తుల పరిష్కారం, పెండింగ్స్ తదితర అంశాలపై మండలం వారీగా ఆయా తాహసిల్దార్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పలు మండలాల్లో ధరణి దరఖాస్తులు ఎక్కువ సంఖ్యలో పెండింగ్లో ఉన్నాయని, వాటిని పరిష్కరించడంలో తాహసిల్దార్లు సీరియస్‌గా పనిచేయాలన్నారు. సరి అయిన కారణాలు లేకుండా తిరస్కరించరాదన్నారు. దరఖాస్తుదారులు కార్యాలయాల చుట్టూ తిరిగే వేసార ఇపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దరఖాస్తులు తిరస్కరిస్తే దానికి సంబంధించి స్పెసిఫిక్ కారణం చేపాలని, ఆమోదించడానికి క్లియర్‌గా రిమార్క్స్ ఉండాలన్నారు. పాస్‌బుక్ డేలా కరక్షన్, సక్సేషన్, మ్యూటేషన్, మిస్సింగ్ నంబర్స్, కన్వెన్షన్ ఇంటిమేషన్, జిఎల్, ఎంజిపిఎల్ఏ, ప్రొహిబిషన్ ప్రాపర్టీస్, కోర్టు కేసెస్, నాలా పిపిబి కేసులు, నాలా వితౌట్ పిపిబి, తదితరాలనను క్షుణ్ణంగా పరిశీలించి అన్నింటికి క్లియర్ చేయాలని సూచించారు. నిర్లక్ష్యం వహించరాని పెండింగ్లో ఉన్నట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ధరణిలో వచ్చిన అన్ని దరఖాస్తులను ప్రాపర్‌గా డిస్పోజల్ చేయాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావ్వరాదని తెలిపారు. ఆయా తాహసిల్దార్లు ప్రత్యేక దృష్టితో పూర్తి బాధ్యతగా ఈనెలాఖరులోగా తమ మండలంలో గల ధరణి దరఖాస్తులన్నింటికి పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఆయా విషయాలలో రెవెన్యూ యాక్ట్ మేరకు పూర్తి అవగాహనతో పనిచేయాలని సూచించారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, డిఆర్ఓ రాధికారమణి, రెవెన్యూ డివిజనల్ అధికారులు నగేష్, రమేష్ బాబు, అన్ని మండలాల తాహసిల్దార్లు, సూపరిండెంట్లు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శరత్, పక్కన అదనపు కలెక్టర్ వీరారెడ్డి, తదితరులు



పూడ్చిన మృతదేహాన్ని వెలికి తీస్తున్న దృశ్యం

# పూడ్చిన మృతదేహానికి పోస్టుమార్టం

**పాపన్నపేట, నవంబరు 4, ప్రభాతవార్త:** పూడ్చిపెట్టిన మృతదేహన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిర్వహించిన సంఘటన మండల పరిధి లోని కుర్తివాడలో శుక్రవారం చోటు చేసుకుంది. మెదక్ టౌన్ సిఐ మధు, పాపన్నపేట ఎస్ఐ విజయ్‌కుమార్‌ల కథనం ప్రకారం... ఇటీవల మెదక్ పట్టణంలోని గీతా కళాశాలలో వాచ్‌మెన్ సంజీవులు (45) మృతి చెందగా పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించగా శవాన్ని బంధువుల సమక్షంలో అంతక్రియలు నిర్వహించారు. సంజీవులు మృతి అనుమానాస్పదంగా ఉందంటూ సోషల్ మీడియాలో వార్త వైరల్ కావడంతో పూడ్చిన శవానికి వెలికి తీసి మరో మారు పోస్టుమార్టం నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు. పోస్టుమార్టం నివేదిక అందాక వివరాలు వెల్లడిస్తామని సిఐ, ఎస్ఐల వివరించారు.

# కొనుగోలు కేంద్రాల వద్ద ధర్నాలు చేస్తే కేంద్రాన్ని ఎత్తేస్తాం

**కొనుగోలు కేంద్రాలతో ప్రభుత్వానికి రూ.10 వేల కోట్ల నష్టం**
**రైతులు ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ప్రథమ లక్ష్యం**
**ఎమ్మెల్యే మదన్‌రెడ్డి**

**కౌడిపల్లి, నవంబర్ 4, ప్రభాతవార్త :** దేశంలో ఎక్కడా లేనివిధంగా వరికొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ధాన్యాన్ని సేకరిస్తుంటే అర్ధర హితంగా ప్రతిపక్షాలు కొనుగోలు కేంద్రాల వద్ద ధర్నాలు చేస్తే కొనుగోలు కేంద్రాన్ని ఎత్తేస్తామని నర్సాపూర్ ఎమ్మెల్యే మధన్‌రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం కౌడిపల్లి మండల పరిధిలోని తునికి,వెంకట్రావుపేట్,రా యిలాపూర్, నాగ్సన్‌పల్లి, కొత్త చెరువు తండా, మహమ్మద్ నగర్, గ్రామాల్లో మహమ్మద్ నగర్ సొసైటీ, ఏకేపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడానికి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి ధాన్యం కొనుగోలు చేస్తుందని అన్నారు. చివరి గింజవరకు కొనుగోలు చేస్తామని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల పక్షాన ఎల్లప్పుడు ఉండి రైతుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ కవిత అమర్‌సింగ్, ఎంపిపి రాజునాయక్, వైస్‌ఎంపిపి నవీన్, మహమ్మద్‌నగర్ సొసైటీ చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్‌రెడ్డి, వైస్ చైర్మన్‌చిలుముల చిన్నంరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చిలుముల వెంకటేశ్వర్‌రెడ్డి, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సార రామాగౌడ్, మండల కో ఆప్షన్ నెంబర్ హైమద్, మండల ఎంపిటీసీల ఫోరం అధ్యక్షుడు ప్రవీన్‌కుమార్, తహసీల్దార్ కమలాద్రి,ఏవో స్వప్న, ఏపీఎం సంగమేశ్వర్,ఎంపిటీసీలు సారా స్వప్న కిషోర్‌గౌడ్, సునీత కిషన్ నాయక్, సాజిదా చేగంపాషా, సర్పంచులు ఎల్లం, చంద్రశేఖర్ గుప్తా, పద్మ కిష్టయ్య, షేకులు, దివ్య మహిపాల్‌రెడ్డి, నాజియా సలీం శ్రీజ గణేష్, పద్మ దుద్యానాయక్, లావణ్య మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

# పిఇటిఎల్ పరిశ్రమపై చర్యలు తీసుకోవాలి

**- సీపీఎం జిల్లా కమిటి సభ్యులు వాజీద్ అలీ**




మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కమిటి సభ్యులు వాజీద్ అలీ

**పటాన్‌చెరువు, నవంబరు 4, ప్రభాతవార్త:** ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న పిఇటిఎల్ పరిశ్రమ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సీపీఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు ఎండి వాజీద్ అలీ డిమాండ్ చేశారు. శుక్రవారం కాలుష్య నివారణ మండలి జోనల్ కార్యాలయంలో జోనల్ కమీషనర్‌కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా వాజీద్ అలీ మాట్లాడుతూ పాశమైలారం, బొల్లారం కాజిపల్లి, గడ్డపోతారం బొంతపల్లి, గుమ్మడిదల ప్రాంతాల్లోని రసాయన పరిశ్రమల నుంచి కాలుష్య జలాలను శుద్ధి చేసేందుకు నిత్యం మూడు వందల ట్యాంకర్ల ద్వార కర్మాగారానికి తీసుకువచ్చి కాలుష్య జలాలను శుద్ధి చేస్తుంటారన్నారు. కర్మాగారంలో కాలుష్య జలాలను సరైన పద్ధతితో శుద్ధి చేయకుండా అండర్ గ్రౌండ్ పైప్‌లైన్ ద్వార మూసి నదిలోకి తరలిస్తున్నారని ఆరోపించారు. నోవపాన్ ప్రాంతంలో పైప్‌లైన్ పగిలిన సందర్భాల్లో కర్మాగారం నుంచి వదిలిన వ్యర్థ జాలలు అటుగా ఉన్న నక్కవాగులో కలిసి మంజీరా నదిలో సైతం కలుస్తున్నాయని విచారం వ్యక్తం చేశారు. కలుషిత నీరు భూగర్భంలోకి పోవడంతో పటాన్‌చెరువు, ముత్తంగి, ఇస్నాపూర్ ప్రాంతాలు కలుషితమై పోతున్నాయని వాపోయారు. సుప్రిం కోర్టు ఆదేశాలకు తిలోదకాలు ఇస్తున్న పిఈటిఎల్ జిఎం పొల్యూషన్ అధికారులతో కుమ్మకయ్యారని మండిపడ్డారు. యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

### గ్రామాభివృద్ధిపై హర్షం

**బెజ్జంకి, నవంబర్ 4,ప్రభాతవార్త :** బెజ్జంకి మండలం రేగులపల్లి గ్రామంలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్విని యోగం చేసుకొని గ్రామ సర్పంచ్ జెల్ల అయిలయ్య గ్రామాన్ని అభివృద్ధి చేయడం హర్షించదగ్గ విషయమని సీసీఎస్ శిక్షణాధికారులు పెర్కో న్నారు. ఇటివల శిక్షణఅధికారులు శిక్షణ నిమిత్తం గ్రామంలో నాలుగు రోజుల పాటు పర్యవేక్షించి పలు అంశాలపై శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ గ్రామంలో మంచి నీటి,తడి పొడి చెత్త వేరు చేయడం,నర్సరీ నిర్వాహణ వంటి అభివృద్ధి పనులు చాలా మెరుగ్గా ఉన్నారు. ఇంచార్జ్ ఎంపిడిఒ అంజయ్యతో పాటు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల సమగ్రాభివృద్ధి అందరికి ఆదర్శం

**సిద్దిపేట, ప్రభాత వార్త ప్రతినిధి:** మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ హైదరాబాదులో శిక్షణ పొందుతున్న సెంట్రల్ సెక్రటేరియట్ అసిస్టెంట్ సెక్షన్ అధికారులు 21 మంది ఐదు బృందాలుగా జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాల్లో ఆరు రోజుల పాటు పర్యటించి క్షేత్రస్థాయిలో గ్రామాల్లో అమలవుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు, అధికార యాంత్రాంగం పనితీరును తెలుసుకుని వారి అనుభవాలను శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ ముజమీల్ ఖాన్‌తో పంచుకున్నారు. పర్యటనలో పరిశీలించిన గ్రామాలభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, గ్రామ పరిపాలన వ్యవస్థ, వ్యవసాయ రంగం, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ పోలీసుల వ్యవస్థ, విద్య, వైద్యం, పరిశుభ్రత, రహదారులు, విద్యుత్ వ్యవస్థ తదితర సౌకర్యాల తీరులను పరిశీలించామని ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధికి సంబందించి పల్లె ప్రగతి, పల్లె ప్రకృతి వనం, మిషన్ భగీరథ ద్వారా మంచి నీరు అందిచడం, మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పూడికతీత, ఆసరా పింఛన్లు, గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా చెత్త వెరుచేసీ ఎరువుల తయారీ, వైకుంఠదామాలు అనేక సంక్షేమ పథకాలు బాగున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు వచ్చి క్షేత్రస్థాయిలో పరిశీలించి గ్రామీణాభివృద్ధి వివరాలు సేకరించి మంచి రిపోర్ట్ తయారు చేయడం శుభ పరిణామమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత ్వం అన్ని రంగాల్లో ముందుండి దేశంలోని అభివృద్ధిలో మొదటి వరసలో ఉందన్నారు. మీరు అందరికీ మంచి ఉన్నతంగా సేవలు అందించాలనీ సూచించారు. మంచి పేరు గుర్తింపు అనేది మన అలవాట్లు, మనం రోజు చేసే పని క్రమం తప్పకుండా చేయడం వలన దానంతటదే పేరు గుర్తుంపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం మొడల్ అధికారి డిఆర్‌డిఏ ఎపిడి ఓబులేసు, ఐదు మండలాల ఎంపిడిఓలు పాల్గొన్నారు.



జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్‌తో సిబ్బంది

